నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# వికారాబాద్

సోమవారం 16 అక్టోబర్ 2023 | MONDAY, OCTOBER 16, 2023 | VIKARABAD | పేజీలు PAGES : 12




బీఆర్ఎస్ అభ్యర్థులు నరేందర్‌రెడ్డి, రోహిత్‌రెడ్డిలకు బీ-ఫామ్‌లు అందిస్తున్న సీఎం కేసీఆర్

- అన్నదాతకు అన్నింటా అండ.. సంక్షేమానికి పెద్దపీట
- కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికీ ధీమా
- దశలవారీగా రైతుబంధు సాయం, ఆసరా పింఛన్ల పెంపు
- సౌభాగ్యలక్ష్మి, అన్నపూర్ణ వంటి కొత్త పథకాల ప్రకటన
- అన్ని వర్గాలకు అగ్రతాంబూలాలిచ్చిన సీఎం కేసీఆర్
- సంతృప్తి వ్యక్తం చేస్తున్న అన్ని వర్గాల ప్రజలు.. అంబరాన్నంటిన సంబురాలు

# సమర శంఖారావం

**నేటి నుంచి బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం**

**కొడంగల్, తాండూరు అభ్యర్థులకు బీ- ఫామ్‌లు అందజేసిన సీఎం కేసీఆర్**

**నేడు వికారాబాద్, పరిగి, తాండూర్ అభ్యర్థులకు బీ-ఫామ్‌లు..**

**ప్రచారానికి సర్వం సిద్ధం చేసుకున్న అభ్యర్థులు**

నేటి నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం హోరెత్తనున్నది. ఆదివారం సీఎం కేసీఆర్ ఎన్నికల శంఖారావాన్ని పూరించగా.. జిల్లాలోనూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించేందుకు బీఆర్ఎస్ అభ్యర్థులు అంతా సిద్ధం చేసుకున్నారు. కొడంగల్ నియోజకవర్గ అభ్యర్థి పట్నం నరేందర్‌రెడ్డి, తాండూరు అభ్యర్థి రోహిత్‌రెడ్డికి సీఎం కేసీఆర్ బీ-ఫామ్‌ను అందజేయగా.. నేడు వికారాబాద్, పరిగి నియోజకవర్గ అభ్యర్థులు మెతుకు ఆనంద్, కొప్పుల మహేశ్‌రెడ్డిలకు అందజేయనున్నారు. ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో ఒక విడుత ప్రచారాన్ని పూర్తి చేసిన బీఆర్ఎస్ అభ్యర్థులు.. నేటి నుంచి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయనున్నారు. బైక్ ర్యాలీలు, రోడ్ షోలు, సభలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారాలకు ఇప్పటికే ప్రణాళికలు రూపొందించుకున్నారు. వికారాబాద్ మండలం పెండ్లిమడుగు నుంచి మెతుకు ఆనంద్, మదన్‌పల్లి నుంచి కొడంగల్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. రేపు కులకచర్ల మండలం నుంచి మహేశ్‌రెడ్డి, బషీరాబాద్ మండలం నుంచి రోహిత్‌రెడ్డి ప్రచారం చేయనున్నారు.

-వికారాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)

6లో

# సన్నబియ్యం.. రూ. 400లకే సిలిండర్ సంబురం

## సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ మ్యానిఫెస్టో

సకలజనుల సంక్షేమం.. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను రూపకల్పన చేసింది. ఆదివారం తెలంగాణ భవన్‌లో సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోపై ఉమ్మడి జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సంక్షేమం విషయంలో ఏమాత్రం రాజీపడకుండా పాత పథకాలకు సంబంధించిన సాయాన్ని పెంచుతూనే.. మరిన్ని కొత్త పథకాలను ప్రకటించడంపై అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. మరోసారి అధికారంలోకి రాగానే అన్నపూర్ణ పథకం కింద రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని సీఎం ప్రకటించారు. అంతేకాకుండా ఇప్పుడిస్తున్న ఆసరా పింఛన్లను 5వేల వరకు, రైతుబంధు సాయాన్ని రూ.16వేల వరకు దశలవారీగా పెంచనున్నట్లు పేర్కొన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద అర్హులైన పేద మహిళలకు ప్రతి నెలా రూ.3వేల భృతి ఇస్తామన్నారు. కేసీఆర్ బీమా పేరిట ప్రతి ఇంటికీ ఆర్థిక ధీమా కల్పిస్తామని, అందుకోసం ప్రతి ఏడాది ఎల్ఐసీ ప్రీమియం ప్రభుత్వమే చెల్లించనున్నట్లు తెలిపారు. గత ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలతోపాటు, అందులోలేని అనేక పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టి అమలు చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత మ్యానిఫెస్టోను సైతం ఖచ్చితంగా అమలు చేసి తీరుతారన్న నమ్మకాన్ని ప్రజానీకం వ్యక్తం చేస్తున్నది. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ప్రతిపక్ష పార్టీల్లో గుబులు పుట్టిస్తుండగా.. బీఆర్ఎస్ అభ్యర్థులు మాత్రం గెలుపు ధీమాను వ్యక్తం చేస్తున్నారు.

-వికారాబాద్, అక్టోబర్ 15 (నమస్తే తెలంగాణ)




కడ్తాల్‌లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



షాద్‌నగర్ పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో కొలువుదీరిన అమ్మవారు..

**అమ్మవు నీవే.. అఖిల జగాలకు..**

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు షురూ అయ్యాయి. ఆదివారం మొదటి రోజు అమ్మవారు బాలాత్రిపురాసుందరీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. -న్యూస్ నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ